

అలుగు పారుతున్న లక్ష్మాపూర్ చెరువు



రోడ్డు బ్రిడ్జిపై ప్రవహిస్తున్న ఉద్దమర్రి వాగు

# భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న చెరువులు



పొంగి ప్రవహిస్తున్న వాగుల వద్ద భారీ కేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు

- ప్రమాదకరంగా ప్రవహిస్తోన్న వాగులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారుల సూచనలు

శామీర్ పేట, ఆగస్టు 18 (ఆంధ్రప్రభ) : ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలతో ఉమ్మడి శామీర్‌పేట్ మండలంలో చెరువులు అలుగులు పారుతున్నాయి. వాగులు పొంగి పొర్లుతున్నాయి. దీంతో అధికారులు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మేడ్చల్ జిల్లా ఉమ్మడి శామీర్‌పేట్ మండలంతో పాటు చుట్టూపక్క ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో జలకళ సంతరించుకుంది. ఎక్కడ చూసినా చెరువులు, కుంటలు, వాగులు నీటితో కళకళలాడుతున్నాయి. మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని ఉద్దెమర్రి వాగుకు వరద పోటెత్తింది. దీంతో ఉద్దెమర్రి వాగు వరద ఉధృతితో ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో ఉద్దెమర్రి, మూడుచింతలపల్లి మధ్య రాకపోకలను అధికారులు నిలిపివేశారు. వరద ఉధృతి తగ్గిన తరువాత తిరిగి రాకపోకలను పునరుద్ధ రిస్తామ ని, అప్పటి వరకు ఎవరూ ఈ మార్గంలో వాగు బ్రిడ్జి మీదుగా ప్రయాణం చేయొద్దని పోలీస్ అధికారులు సూచించారు. మరో వైపు లక్ష్మాపూర్ చెరువు అలుగు పారుతుంది. దీంతో చెరువు పరిసరాలను చూసేందుకు సందర్శకులు వస్తున్నారు. అటు అలియాబాద్ - బాబ గూడ మధ్య వాగుకు కూడా వరద పెరుగు తుండటంతో అక్కడి మార్గం ద్వారా ప్రయాణం చేసే వారు కూడా మరో మార్గం ద్వారా ప్రయాణం చేయ డం మంచిదని అధికారులు సూచిస్తున్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రమాదకర ప్రాంతాలలో తగు రీతిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# చట్ట ప్రకారం వేతనాలను అమలు చేయాలి

- రాంకీ యాజమాన్య కుట్రలను తిప్పికొట్టండి
- పోరాడే కార్మికులకు మద్దతు ఇవ్వండి
- రాంకీ అధికారులపై లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలి
- ఎర్ర అశోక్, జె.చంద్రశేఖర్

జవహర్ నగర్, ఆగస్టు 18 (ఆంధ్రప్రభ) : గత 15 నెలలుగా కార్మికులకు చట్టం ప్రకారం రావాల్సిన వేతన ఒప్పందం అమలు చేయకుండా కార్మికులను హింసిస్తున్న రాంకి యాజమాన్యంపై లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం రోజు డంపింగ్ యార్డ్ గేటు ముందు సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెను ఉద్దేశించి సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర అశోక్, జె.చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ దాదాపు 2000 మంది కార్మికులు ఈ సంస్థలో డ్రైవర్లుగా హెల్పర్లుగా పని చేస్తున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పెంచి పోషించుకోలేక యూనియన్‌ను స్థాపించుకొని. జీతాలు పెంచమని అడుగుతుంటే యాజమాన్యం స్పందించడం లేదన్నారు. చర్చల పేరుతో కాలయాపన చేస్తుందని, లేబర్ అధికారులు సూచించిన కూడా వారి సూచనలను లెక్కచేయకుండా యాజమాన్యం మొండికేసిందన్నారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతుందని, ప్రభుత్వాన్ని మోసం చేస్తుందని, ఇటు కార్మికులను మోసం చేస్తుందన్నారు. చెత్త పేరుతో కోట్లాది రూపాయలు సంపాదిస్తున్న యాజమాన్యం శ్రమ చేసే కార్మికులను గుర్తించకుండా జీతాలు పెంచకుండా సతాయిస్తుందని, దీని



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

వెంటనే విరమించుకోవాలని, చుట్టూ ఉండే పరిసరాలను బస్తీలను బస్తీల్లో ఉండే ప్రజల ఆరోగ్యాలను యాజమాన్యం పట్టించుకోవడం లేదని తెలిపారు. దుర్వాసనతో ప్రజలు రోజు అల్లాడుతున్నారని, ఆ వాసనలోనే అనునిత్యం పనిచేస్తున్న కార్మికులను ఆరోగ్యాలను కూడా ఫణంగా పెట్టి హైదరాబాద్ ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. లాభాలు మాత్రం యాజమాన్యం తీసుకుంటుందని, చట్టపరంగా వేదన ఒప్పందాన్ని చర్చల ప్రకారం సామరస్యంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ ఐ.రమేష్, యూనియన్ ఆఫీస్ బేరర్స్ కుమారస్వామి, వెంకీ, మస్తాన్, మల్లేష్, బాలకృష్ణ, సతీష్, దర్గా స్వామి, శ్రీనివాస్ గౌడ్, భాస్కర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావ్ నూతన కమిటీ

- 70 మందితో కొలువుదీరిన నూతన కమిటీ
- అధ్యక్షులు సునీల్ కుమార్



బాబు జగ్జీవన్ రావ్ నూతన కమిటీ

జవహర్ నగర్, ఆగస్టు 18 (ఆంధ్రప్రభ): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక అంబేద్కర్ నగర్‌లో సోమవారం బాబు జగ్జీవన్ రామ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు అందరూ గడిపే సునీల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గడిపే సునీల్ మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ డివిజన్ అభివృద్ధి కొరకు పాటుపడుతు ప్రజలను సమైక్య పరుస్తు, ప్రజా అభివృద్ధి కొరకు ప్రభుత్వ పథకాలను, ప్రజలకు అందే విధంగా ఉన్నత అధికారులను కలిసి వారి దృష్టికి తీసుకువెళ్లి అందరికీ సమన్యాయం కలిగేలా అందరి కోసం ఆహర్నిషలు కృషి చేస్తూ అందరికీ అందుబాటులో ఉండి తన వంతు సహకారం అందిస్తానన్నారు. అనంతరం కమిటీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులుగా జడల బాలక్రిష్ణ, ఉపాధ్యక్షులు గోపి రాజేష్, ఉపాధ్యక్షులు నవీన్, ఈరెళ్ళి రాజేందర్, సహాయ కార్యదర్శులుగా సంగసాక, ఆంజనేయులు, కోషాధికారిగా న్యాలపల్లి, మహిదర్, ప్రచార కార్యదర్శిగా సాయిపోగు నిఖిల్, ప్రచార కన్వీనర్ బొట్ల అరుణ్, కార్యవర్గం, సంఘ పాక రాము, బోడగల్ల మహేష్, పెద్దింటి జోసఫ్ తదితరలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాము, న్యాల పల్లి నరిందర్, గంధమా యాదగిరి - మంద ఆనంద్, మాడుగుల నిజయ్, పెర్క కనకమ్మ బాల నరసింహ యాదగిరి తధితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తూంకుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో

# టీఎల్ఎం మేళా ప్రదర్శన

- మేళాలో 10 ఉత్తమ పాఠశాలల ఎంపిక



టీఎంఎల్ ప్రద్రర్శనలో పాల్గొన్న ఎంఈఓ కమలాకర్

శామీర్ పేట, ఆగస్టు 18 (ఆంధ్రప్రభ) : తుంకుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో టి ఎల్ ఎం మేళా ప్రదర్శన నిర్వహించారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూముకుంటలో మండల స్థాయి టిఎల్ఎం(టీచింగ్ లర్నింగ్ మెటీరియల్) ప్రదర్శనను ఎం ఈ ఓ కమలాకర్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వేణు గోపాల్‌లు ప్రారంభించారు. ఈ మేళా కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలలు నుంచి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని వివిధ టిఎల్ఎం నమోనాలని ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని శామీర్‌పేట్ మండల విద్యాధికారి కమలాకర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వేణు, గోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శన చేసిన 10 పాఠశాలను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని ఎంఈఓ కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నాగ శారద, ఉపాధ్యాయులు తిరుమలేష్, వెంకట్రాం రెడ్డి, మహేష్, కుమార్ పాల్గొన్నారు.



ప్రదర్శనలు చేసిన ఉపాధ్యాయులు




కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరుతూ, సీపీఎస్ రద్దు కోరుతూ, సెప్టెంబర్ ఒకటో తేదీన ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద తలపెట్టిన పిఆర్టియు టిఎస్ మహా ధర్నా, గోడపత్రికను మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద టి.జి.ఈ జెఎసి చైర్మన్ రవి ప్రకాష్, సెక్రెటరీ జనరల్ వినోద్, పిఆర్టియు టిఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డిలు కలిసి సోమవారం ఆవిష్కరించిన దృశ్యం.

ఆంధ్రప్రభ ప్రతినిధి, మేడ్చల్ జిల్లా, ఆగస్టు

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు అభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 28-08-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942516643 | కాసాని ఎస్ గౌడ్ |
| 2 | జూబ్లీహిల్స్ | 103942516597 | ఈడు శ్యామల |
| 3 | జూబ్లీహిల్స్ | 103942514451 | బత్తి జి రెడ్డి |
| 4 | జూబ్లీహిల్స్ | 103942516596 | బత్తి జి రెడ్డి |
| 5 | జూబ్లీహిల్స్ | 103942516717 | అంతారం రజనీ కాంత్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్